RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

7 జూన్ 2023

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్


సంపుటి : 6, సంచిక :92

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ కోసం పోరాడిన వారికి వెన్నుపోటు మీ కానుకా..?



హైదరాబాద్(శుభ తెలంగాణ): ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్ పరిపాలన తీరుపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరవీరుల స్థూపాన్ని నిర్మించిన 85 సంవత్సరాల వయసు గల యాదగిరి రావు బిల్లును ఇప్పటికీ క్లియర్ చేయలేదంటూ వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా.. యాదగిరి రావుకు బిల్లును చెల్లించలేరా..? అని ట్విట్టర్ లో వైఎస్ షర్మిల ప్రశ్నించారు. "కమీషన్ల కక్కుర్తితో సిసలైన తెలంగాణ వాదాన్ని, పోరాట పటిమను, నేర్పును అవమానిస్తారా..? అసలైన తెలంగాణ వాదం మీ అవినీతి పాలన చెరలో ఉంటే, మోసగాళ్లు, బంధిపోట్లు గద్దెనెక్కి రాష్ట్రాన్ని పీక్కుతింటున్నారు" అంటూ ట్వీట్ లో వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో దళారిలదే రాజ్యం..
# పైరవీ కారులదే భోజ్యం

- తెలంగాణ రాకపోయి ఉంటే..: కాంగ్రెస్‌పై కేసీఆర్ నిప్పులు
- రైతులను మళ్లీ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పేలా కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం
- అందుకే ధరణి పోర్టల్ ను బంగాళా ఖాతంలో కలుపుతానంటున్నారని వ్యాఖ్య
- ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తే రైతులను ముంచినట్లే అన్న కేసీఆర్
- కాంగ్రెస్ అధికారంలో ఉంటే దళారులదే రాజ్యమని మండిపాటు

హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ పాలనలో దళారిలదే రాజ్యం..పైరవీ కారులదే భోజ్యం అని అన్నారు సీఎం కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో పాలమూరు జిల్లాకు 5 మెడికల్ కాలేజీలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తన కంటే పొడుగు, దొడ్డు ఉన్న ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పాలించారు.. చాలా మంది మంత్రులు అయ్యారని..కానీ వాళ్లు ఎందుకు మహబూబ్ నగర్ జిల్లాను అభివృద్ధి చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలు ఆలోచించాలని సూచించారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ గా

వివరాలు 2లో..



## వెరీ వెరీ గుడ్డు

మొదటి స్థానంలో ఏపీ..
రెండో స్థానంలో తెలంగాణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శుభవార్త.. కోడిగుడ్ల ఉత్పత్తిలో ఏపీ నెంబర్‌వన్‌గా నిలిచినట్లు తాజాగా విడుదలైన కేంద్ర పశు సంవర్ధక మంత్రిత్వ శాఖ సర్వే 2022 వెల్లడించింది. కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో ఉంటే.. మనదేశంలో నెంబర్ వన్ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిన విషయాన్ని తాజాగా విడుదల చేసిన సర్వేలో పేర్కొన్నారు. కోడిగుడ్ల లభ్యత, ఉత్పత్తిలో ఏపీ మొదటి స్థానంలో ఉండగా..


వివరాలు 2లో..




## నా సంపదలో అధిక శాతం సమాజానికి ఇచ్చేస్తా

- మరింత సమానత్వంతో కూడిన సమాజానికి కృషి చేస్తానని ప్రకటన
- సమాజంపై సానుకూల ప్రభావం చూపించాలని నిర్ణయం
- ద గివింగ్ ప్లెడ్జ్ కార్యక్రమంలో చేరిన నిఖిల్ కామత్

వివరాలు 2లో..



## ఒడిశా రైలు ప్రమాదం..
## రంగంలోకి దిగిన సీబీఐ!



- బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి 10 మంది సీబీఐ అధికారుల బృందం
- రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాల పరిశీలన
- ఒడిశా పోలీసుల కేసును తమ చేతుల్లోకి తీసుకోనున్న సీబీఐ

వివరాలు 2లో..

## రేషన్ కమీషన్ ను ప్రభుత్వం సొంతానికి వాడుకుంటోంది



- కేంద్రం ఉచితంగా బియ్యం పంపినా వాటిని పేదలకు పంపిణీ చేయడం లేదు: బండి సంజయ్
- రేషన్ డీలర్ల డిమాండ్లను పరిష్కరించడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శ
- ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రేషన్ డీలర్లు సమ్మె చేస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## వచ్చే లోక్ సభ ఎన్నికల్లో
# బీజేపీ, జేడీఎస్ పొత్తు?


కర్ణాటకలో త్వరలో గ్రేటర్ బెంగళూరు, పంచాయతీ ఎన్నికలు

ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా బీజేపీ, జేడీఎస్ పొత్తుపై నిర్ణయం?

బీజేపీ కీలక నేతలతో కుమారస్వామి చర్చలు జరిపినట్లు ప్రచారం

'చూద్దాం' అంటూ పొత్తులపై వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్రంలోని బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలు ఏకమయ్యేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. కర్ణాటకలో కొత్త 'పొత్తు' పొడుస్తోంది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ కలిసి పోటీ చేసేలా అడుగులు పడుతున్నాయి. ఈ విషయంలో స్పష్టమైన ప్రకటనలు రాకున్నా.. రెండు వైపులా చర్చలు జరుగుతున్నాయి. ఇటీవలి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ ను మట్టికరిపించి కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. రెండు నెలలు కూడా గడవకముందే.. కర్ణాటకలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలైంది. గ్రేటర్ బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వచ్చే ఫలితాల ఆధారంగా బీజేపీ, జేడీఎస్ చేతులు కలిపే విషయంపై నిర్ణయం తీసుకోనున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని దేవెగౌడ, మాజీ సీఎం కుమారస్వామి ఢిల్లీలో పర్యటించడం.. కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవెగౌడ హాజరుకావడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది. ఈ పర్యటనలో బీజేపీ కీలక నేతలతో కుమారస్వామి చర్చలు జరిపినట్లుగానూ ప్రచారం



వివరాలు 2లో..

## కేసీఆర్ ఎన్నికల కోసం పని చేసే వ్యక్తి కాదు



- ఐటీ ఉత్పత్తులు మొదలు ఆహార ఉత్పత్తుల వరకు తెలంగాణ పురోగతి చెందిందన్న కేటీఆర్
- గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఒకేసారి 51 పరిశ్రమల ప్రారంభం
- 106 ఎకరాల స్థలంలో నిర్మించే టాయ్స్ పార్కుకు శంకుస్థాపన

వివరాలు 2లో..

## కేసీఆర్ రాజకీయ జూదగాడు

హైదరాబాద్(శుభ తెలంగాణ): :బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు, హెటిరో అధినేత? పార్థసారథిరెడ్డికి చెందిన సాయి సింధు ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి భూమి కేటాయించిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని భూములను సీఎం కేసీఆర్ ఆదాయ వనరుగా చూస్తున్నారని చెప్పారు. కేసీఆర్ దగ్గర కనీసం లక్ష కోట్ల రూపాయల దోపిడీ సొమ్ము ఉందని వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..



## కర్ణాటకలో ఎమ్మెల్సీ స్థానాలకు జూన్ 30న ఉప ఎన్నిక

- పదవీకాలం ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఎమ్మెల్సీ పదవులకు ముగ్గురి రాజీనామా
- ఈ మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్న ఈసీ
- 30వ తేదీనే ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..



# కాంగ్రెస్ పాలనలో దళారిలదే రాజ్యం..పైరవీ కారులదే భోజ్యం

- మొదటి పేజి తరువాయి
ఉందన్నారు. అలాగే తలసరి విద్యుత్ వినియోగంలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు తెచ్చామని చెప్పారు.

**ధరణి పోర్టల్ ఉండాలా వద్దా..**

ధరణి పోర్టల్ను బంగాళాఖాతంలో కలిపేస్తామని కొందరు అంటున్నారని..వారినే బంగాళాఖాతంలో కలిపేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటే....రైతులనే వేసినట్లే అని చెప్పారు. ధరణి పోర్టల్ లేకపోతే రైతు భీమా, రైతు బంధు పథకాలకు ఇబ్బంది అయితదన్నారు. ఒకప్పుడు భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుందామంటే అనేక బాధలు ఉండవని...ఇప్పుడు రైతు తన భూమిని ధరణి ద్వారా సులభంగా అమ్ముకుంటున్నారని చెప్పారు. ధరణి ద్వారా 99 శాతం భూముల సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ధరణి లేకపోతే ఎన్ని బాధలు అయితుండే..ఎన్నిపోలీస్ కేసులు అయితుండే..ఎన్ని కొట్లాటలు, మర్డర్లు అయితుండే అని అన్నారు. ధరణిని తీసేసి రైతుల మధ్య మళ్లీ చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ధరణిలో ఏమైనా మార్చాలంటే హక్కుదారునికే ఉంటుందని..ధరణిలో రైతులకే అధికారం ఇచ్చామన్నారు.

**పాలమూరు పచ్చవడ్డది..**

ఉమ్మడి రాష్ట్రంలో వలసలతో పాలమూరు జిల్లా అల్లాడిపోయిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కానీ ప్రస్తుతం పాలమూరు అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని చెప్పారు. తెలంగాణ వచ్చాక మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేసుకున్నామని..వాటి ద్వారా బ్రహ్మాండంగా చెరువులను అద్భుతంగా చేసుకున్నామన్నారు. మిషన్ కాకతీయ రాక ముందు నాగర్కర్నూల్ పాలెం, బిజినేపల్లి వడ్డెమాను చెరువు మురికి తుమ్మలు, లొట్టపీస్ చెట్లతో నిండి ఉండేవన్నారు. ఇవాళ కేసరి సముద్రం ఎలా తయారైందని అడిగారు. కాంగ్రెస్ పాలనలో కేసరి సముద్రంలో కంపసారి చెట్లు ఉండేవని...నేడు సుందరంగా తయారైందన్నారు. ఇప్పుడు గౌతమ బుద్ధుడు వెలిశాడని... జనం వచ్చి చూసివేళ్లె పర్యాటక ప్రాంతంగా కేసరి సముద్రం మారిందంటే తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘనత అని తెలిపారు.

**పేగు ఎండిపాయెరా...**

దుందుబి వాగుపై గతంలో గోరటి వెంకన్న పాట రాశాడని.... 'పెద్దవాగు ఎండిపాయెరా.. పేగు ఎండిపాయెరా' అని తన పాటలో బాధపడ్డాడని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రస్తుతం అదే వెంకన్న ..వాగు నిండిపాయెరా.. అని పాడుతున్నడని చెప్పారు. దుందుబి వాగుపై చెక్డ్యామ్లు కడితే ఎండకాలంలోనే నీళ్లు నిండి ఉన్నాయని... వాటిని చూసి తన కళ్లల్లో ఆనంద భాష్పాలు వచ్చాయన్నారు. ప్రజల బతుకు ముఖ్యం కాబట్టి.. దాని కోసం పోరాడామన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులు పెండింగ్లో ఉండేవని...తెలంగాణ రాకపోతే ఇప్పటికీ ముందట పడకపోవన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం చొరవతో అవన్నీ స్విచ్చాన్ అయ్యి 20లక్షల ఎకరాలకు సాగునీరు అందించుకునే దిశగా ముందుకుపోతున్నాయన్నారు. అచ్చంపేట ప్రాంతానికి రూ.2వేలకోట్లతో ఉమామహేశ్వర లిఫ్ట్ ప్రోగ్రామ్ను ప్రారంభించుకున్నామని... అచ్చంపేట ప్రాంతంలో ఉన్న ఎత్తిపోతల పథకాలతో అప్పర్ ప్లాటోకు కూడా నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు చేసుకున్నామన్నారు.

**వలసలు వాపస్..**

పాలమూరు జిల్లా నుంచి వలస వెళ్లిన వారంతా వాపస్ వస్తున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. ఆ నాడు వలసపోయిన పాలమూరు జిల్లాకు బిహార్, జార?ండ్, ఒడిశా, యూపీ నుంచి నాట్లు వేసేందుకు కూలీలు వలస రావడం మనకు గర్వకారణమన్నారు. తెలంగాణలో భూముల ధరలు బ్రహ్మాండంగా పెరిగాయన్నారు. పాలమూరు గ్రామాల్లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బొడ్రాయి పండగ చేసుకుంటున్నారంటే గుండెల నిండా సంతోషపడ్డామన్నారు.

# కేసీఆర్ రాజకీయ జూదగాడు

- మొదటి పేజి తరువాయి
ఏ ఎన్నికలు వచ్చినా (ఉపఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు) వందల కోట్లు ఖర్చుపెట్టడం ద్వారా ప్రజా తీర్పును కొనుగోలు చేద్దామన్న ఆలోచన చేస్తున్నారని, ప్రజాస్వామ్య స్ఫూర్తి కాపాడాలనే ఆలోచన కేసీఆర్ కు లేదంటూ వ్యాఖ్యానించారు. భూ దోపిడీకి పాల్పడి లక్ష కోట్ల రూపాయలు సంపాదించి.. ఆ సొమ్ముతో దేశ రాజకీయాలను శాసించాలని సీఎం కేసీఆర్ ఆలోచని అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న నిజాం భూములతో పాటు ఇతర ముఖ్యమైన భూములను తన అనుచరులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. "హెటిరో అధినేత? పార్థసారథిరెడ్డి.. కేసీఆర్ కు అత్యంత అనుంగ శిష్యుడు. ఇప్పటికే ఆయన ఈడీ, ఐటీ కేసులను ఎదుర్కొంటున్నాడు. కరోనా సమయంలో రెమిడీస్ వేర్ ఇంజక్షన్లను ప్రభుత్వం చెప్పిన ధరకు అమ్మకుండా దాదాపు 30 వేల నుంచి 50 వేల రూపాయల వరకూ బ్లాక్ లో అమ్మి.. వందల కోట్లు అక్రమంగా సంపాదించాడు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "2014లో పార్థసారథిరెడ్డి.. సాయి సింధు ఫౌండేషన్ ను స్థాపించి.. ఆ తర్వాత క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం చేపడుతానని చెప్పి.. ప్రభుత్వానికి భూమి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో 2016 లో 15 ఎకరాల భూమిని.. కోకాపేటలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అనాడే చీఫ్ సెక్రటరీ 10 ఎకరాలు సరిపోతాయని చెప్పారు. కానీ.. సీఎం కేసీఆర్ 15 ఎకరాల భూమిని కేటాయించారు. 15 ఎకరాల భూమికి 1500 కోట్ల చొప్పున లెక్కలు వేయాల్సిన అధికారులు ప్రభుత్వ ఒత్తిడితో 505 కోట్లకే తగ్గించారు. 570 జీవో ప్రకారం.. 505 కోట్లనే పరిగణలోకి తీసుకుంటే.. ఏడాదికి 50 కోట్ల 50 లక్షల రూపాయలు రెంటు వసూలు చేయాలి. కానీ.. సీఎం కేసీఆర్ 15 ఎకరాలు కేటాయిస్తూ 1 లక్ష 47 వేల 743 రూపాయలకు రెంట్ కు ఇచ్చారు. ఇది కూడా 60 ఏండ్లకు లీజుకు ఇచ్చారు. అంటే 60 ఏండ్లలో వచ్చే రెంటు విలువ ఒక కోటి 40 లక్షలు మాత్రమే. ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం చూస్తే.. 60 ఏండ్లల్లో 5 వేల 346 కోట్ల రూపాయల రెంటు రావాలి. ఇంతకంటే దోపిడీ ఎక్కడైనా ఉంటుందా..?" అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

కేసీఆర్ భూ దోపిడీపై ప్రతిరోజూ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడిస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. యశోద ఆసపత్రికి కేటాయించిన భూమి గురించి రేపు .. ఆ తర్వాత రోజు కుర్ర శ్రీనివాస్ కు కేటాయించిన భూముల గురించి వివరాలు చెబుతానని చెప్పారు. "సీఎం కేసీఆర్ రాజకీయ జూదగాడు. దేశ రాజకీయాలను కలుషితం చేసేందుకు బీఆర్ఎస్ పేరుతో బయలుదేరాడు" అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రేషన్ కమీషన్ ను ప్రభుత్వం సొంతానికి వాడుకుంటోంది

**హైదరాబాద్ :**కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపించినప్పటికీ వాటిని పేదలకు సక్రమంగా పంపిణీ చేయడం లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సం జయ్ ఆరోపించారు. రేషన్ డీలర్ల డిమాండ్లను పరిష్కరిం చడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యా రన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వారు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందన్నారు. రేషన్ కు సంబంధించి సకాలంలో కమీషన్ చెల్లిస్తున్నప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం దానిని సొంతానికి వాడుకుంటోందని ఆరోపించారు. డీలర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు.

# పొంగులేటికి కొత్త తలనొప్పులు.. ఎన్టీఆర్ విగ్రహం చుట్టే రాజకీయాలు



దోస్తీ అంటేనే తోడుండడం. అవసరమైనప్పుడు అండగా ఉండడమే అసలైన దోస్తీ. అయితే.. ఒక్కోసారి దోస్తీ కూడా తిప్పలు తెచ్చిపెట్టే అవకాశం పాలిటిక్స్ లోనే ఉంటుంది. ఖమ్మం జిల్లా రాజకీయంలో సొంత దారిలో పోతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కొత్త తలనొప్పులు తప్పట్లేదంటున్నారు ఆయన సన్నిహితులు. అటు జగన్ తో దోస్తీ, ఇటు ఎన్టీఆర్ విగ్రహం గొడవ ఆయనకు ఇబ్బందేనన్న టాక్ నడుస్తోంది. మొన్న ఎన్టీఆర్ విగ్రహం గొడవ ఆయనకు వ్యతిరేకంగా జరగలేదు. కృష్ణుడి రూపంలో వద్దని ఇటు ఇస్కాన్, అటు యాదవ సంఘాలు అభ్యంతరం చెప్పాయి. అయితే.. దీన్ని పొంగులేటి టార్గెట్ గా మంత్రి పువ్వాడ వర్గం బాగానే ఉపయోగించుకుంది. గొడవకు పొంగులేటే కారణం అంటూ కొందరు నిరసనలు చేశారు. పొంగులేటి ఎన్టీఆర్ కు నివాళులర్పించాక ఆయన విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఇదంతా మంత్రి పువ్వాడే చేయించారన్న టాక్ నడుస్తోంది.

ఖమ్మం పాలిటిక్స్ లో అన్ని పార్టీల్లోనూ మొదటి నుంచి కమ్మ కులం కీలకంగా ఉంది. వారిని ఆకట్టుకోవడానికి ఎలక్షన్ ఏడాదిలో రాజకీయంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఎన్టీఆర్ విగ్రహం వివాదాన్ని పొంగులేటి టార్గెట్ గా మలుపుతున్నారని ఆయన అనుచరులు అంటున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే ఏపీ సీఎం వైఎస్ జగన్ తో పొంగులేటికి ఉన్న దోస్తీ కూడా ఖమ్మంలో హాట్ టాపిక్ గా మారింది. నిజానికి 2014లో వైఎస్సార్ పార్టీ నుంచే పొంగులేటి ఎంపీగా గెలిచారు. తర్వాతే టీఆర్ఎస్ లోకి మారారు. పార్టీ మారినా జగన్ తో దోస్తీ కొనసాగింది. ఏపీలో పొంగులేటికి చాలా కాంట్రాక్టు పనులు కూడా అప్పగించారు. ఇంత వరకు ఇబ్బంది లేదుగానీ... ఏపీలో జగన్ కమ్మ కులాన్ని టార్గెట్ చేస్తున్నారన్న విమర్శలే ఖమ్మం పాలిటిక్స్ లో ఎఫెక్ట్ చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. ఇదే పాయింట్ ను పొంగులేటి టార్గెట్ గా ప్రత్యర్థి వర్గం బాగా ప్రచారం చేస్తోంది.

మరోవైపు పొంగులేటి టార్గెట్ గా పువ్వాడ వర్గం విమర్శలు చేస్తుంటే.. ఇటు బీఆర్ఎస్ టార్గెట్ గా టీడీపీ కూడా రంగంలోకి దిగింది. టీడీపీనే లేకుండా చేసే కుట్ర అటు ఏపీలో జగన్, ఇటు తెలంగాణలో కేసీఆర్ చేస్తున్నారని ప్రచారం చేస్తోంది. ఏదేమైనా కులం అంశం తెరపైకి రావడం కొంత ఇబ్బందికరమేనని పొంగులేటి వర్గం నేతలు అంటున్నారు. లోకల్ గా మరో ఇంట్రెస్టింగ్ చర్చ కూడా జరుగుతోంది. పొంగులేటి టార్గెట్ గా ప్రచారం చేస్తున్న పువ్వాడ కూడా గతంలో జగన్ అనుచరుడే కావడం. జగన్ తోనే నా జీవితం అని అప్పట్లో పువ్వాడ స్టేట్ మెంట్లు కూడా ఇచ్చారు. దీంతో రాజకీయంలో అవసరమైనప్పుడే కులం గుర్తొస్తుందని స్థానిక లీడర్లు కామెంట్ చేస్తున్నారు.

# నా సంపదలో అధిక శాతం సమాజానికి ఇచ్చేస్తా

ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'జెరోదా' వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ (35) చిన్న వయసులోనే పెద్ద మనసు చాటారు. తన సంపదలో అధిక శాతాన్ని సమాజం కోసం ఇచ్చేస్తానని ఆయన తాజాగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి 'ద గివింగ్ ప్లెడ్జ్'లో చేరిపోయారు. వారెన్ బఫెట్, మిలిందా ఫ్రెంచ్ గేట్స్, బిల్ గేట్స్ 'ద గివింగ్ ప్లెడ్జ్' కార్యక్రమాన్ని గతంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా సమాజం కోసం తమ సంపదను దానం చేస్తామని ప్రకటించిన నాలుగో భారతీయుడు నిఖిల్ కామత్ కావడం గమనించొచ్చు. ఇంతకుముందు విప్రో అజీమ్ ప్రేమ్ జీ, బయోకాన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, ఆయన శ్రీమతి రోహిణి ఈ కార్యక్రమంలో చేరుతున్నట్లు ప్రకటించారు. "ఒక యువ దాతృత్వవాదిగా గివింగ్ ప్లెడ్జ్ (సంపద దానం చేస్తూ ప్రమాణం చేయడం) లో చేరడాన్ని గౌరవంగా భావిస్తూ దీన్ని రాస్తున్నాను. ప్రపంచంపై సానుకూల ప్రభావం చూపించేందుకు నేను నిర్ణయించుకున్నాను. మరింత సమానత్వంతో కూడిన సమాజం అనే ఫౌండేషన్ లక్ష్యం నా విలువలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది" అని కామత్ వివరించాడు.

# వెరీ వెరీ గుడ్డు మొదటి స్థానంలో ఏపీ.. రెండో స్థానంలో తెలంగాణ

- మొదటి పేజి తరువాయి
తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. దేశంలో మిగతా రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్లో తలసరి గుడ్ల లభ్యత అత్యధికంగా ఉందని.. ఏపీలో ఆంధ్రప్రదేశ్ ఏడాదికి తలసరి 501 గుడ్ల లభ్యతతో నంబర్%--%1 స్థానంలో ఉందని సర్వే వెల్లడించింది. గుడ్ల లభ్యతలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని సర్వే పేర్కొంది. తెలంగాణలో తలసరి గుడ్ల లభ్యత 442 కాగా.. దేశవ్యాప్తంగా ఏడాదికి సగటు తలసరి గుడ్ల లభ్యత కేవలం 95 మాత్రమే ఉందని సర్వే పేర్కొంది. కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా.. తెలంగాణ రెండో స్థానంలో.. తమిళనాడు మూడో స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. నాలుగో స్థానంలో పశ్చిమ బెంగాల్.. ఐదో స్థానంలో కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఏపీలో పెరటి కోళ్ల ఉత్పత్తి గడిచిన రెండేళ్లలో పెరిగినట్లుగా పేర్కొన్నారు. 2020–21లో పెరటి కోళ్ల సంఖ్య 1,23,70, 740 ఉండగా.. 2021–22లో 1,31,69,200కు పెరిగినట్లుగా సర్వే వెల్లడించింది. కాగా.. కోడిగుడ్ల ఉత్పత్తి విషయంలోనూ దేశవ్యాప్తంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కోడిగుడ్ల లభ్యతలో నాలుగో స్థానంలో ఉన్న తమిళనాడు గుడ్ల ఉత్పత్తిలో మాత్రం రెండో స్థానంలోను.. గుడ్ల లభ్యతలో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ ఉత్పత్తిలో మాత్రం మూడో స్థానంలోనూ ఉన్నాయని సర్వే పేర్కొంది.

దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ తలసరి గుడ్ల లభ్యత అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఏపీలో ఏడాదికి తలసరి 501 గుడ్ల లభ్యతతో నెంబర్ వన్ స్థానంలో ఉంటే.. 442 గుడ్ల తలసరి

లభ్యతతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. కీలకమైన అంశం ఏమంటే.. దేశవ్యాప్తంగా ఏడాదికి సగటు తలసరి గుడ్ల లభ్యత కేవలం 95 మాత్రమే ఉండటం గమనార్హం. 1950–51 లో ఏడాదికి తలసరి కోడిగుడ్ల లభ్యత మన దేశంలో కేవలం ఐదు మాత్రమే ఉండగా.. 2021–22 నాటికి తలసరి గుడ్ల లభ్యత 90కు చేరుకుంది. కానీ.. అందుకు 5 రెట్లు ఎక్కువగా ఏపీ ఉండటం గమనార్హం.

# ఒడిశా రైలు ప్రమాదం.. రంగంలోకి దిగిన సీబీఐ!

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై దర్యాప్తు చేసేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ రోజు ఉదయం 10 మంది సీబీఐ అధికారుల బృందం బాలాసోర్లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుంది. ఘటనకు కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను అధికారులు పరిశీలించారు.ప్రమాదంపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సీబీఐ అధికారులు ఒడిశా పోలీసుల నుంచి ఈ కేసును తమ చేతుల్లోకి తీసుకోనున్నారు.

మరోవైపు రైలు ప్రమాద ఘటనలో కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు వ్యక్తమైన విషయం తెలిసిందే. రైళ్లు సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన 'ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు అధికారులు సీబీఐ దర్యాప్తునకు సిఫార్సు చేశారు.సిగ్నలింగ్ లోపం వల్లే ప్రమాదం జరిగిందా? లేక ఉద్దేశపూర్వకంగానే ఎవరైనా చేశారా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు.. ఇంటర్లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్లైన్కు ఖాయం చేసిన రూటును లూప్ లైనుకు మార్చడం సాధ్యం కాదని రైల్వే అధికారి ఒకరు చెప్పారు. అందుకే సీబీఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. ఇక గత శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 278 మంది చనిపోయారు. 1,100 మందికి పైగా గాయపడ్డారు.

# వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ పొత్తు?

- మొదటి పేజి తరువాయి
సాగుతోంది. 2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి వెళ్లడంపై కుమారస్వామి తాజాగా స్పందిస్తూ.. "సొంతంగా మా పార్టీని అభివృద్ధి చేసేందుకే మా ప్రాధాన్యత. చూద్దాం ఏమవుతుందో!" అని చెప్పడం గమనార్హం.

లోక్ సభ ఎన్నికలకు జేడీఎస్ ఒంటరిగా వెళ్తుందా? లేక పొత్తులతో వెళ్తుందా? అనేది ఇప్పుడే చెప్పడం కష్టమని జేడీఎస్ నేత ఒకరు అన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, జేడీఎస్ కలిసి పోటీ చేయగా.. చెరో సీటుతో సరిపెట్టుకున్నాయి.

# కర్ణాటకలో ఎమ్మెల్సీ స్థానాలకు జూన్ 30న ఉప ఎన్నిక

కర్ణాటకలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసింది. గతంలో ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన ముగ్గురు పదవీకాలం ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో వారు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. పర్యవసానంగా ఖాళీ అయిన ఈ మూడు స్థానాలకు ఈసీ ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జూన్ 13న నోటిఫికేషన్, జూన్ 20 వరకు నామినేషన్ల స్వీకరణ, 21న నామినేషన్ల పరిశీలన ఉంటాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువును జూన్ 23గా నిర్ణయించారు. జూన్ 30న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## కేసీఆర్ ఎన్నికల కోసం పని చేసే వ్యక్తి కాదు

:ఐటీ ఉత్పత్తులు మొదలు ఆహార ఉత్పత్తుల దాకా తెలంగాణ అద్భుత పురోగతి సాధించిందని ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా దండు మల్కాపూర్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో జరిగిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఏకకాలంలో 51 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. పలు కార్యాలయాలను కూడా ప్రారంభించారు. చిన్నారుల కోసం బొమ్మలు తయారు చేసేందుకు ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్న టాయ్స్ పార్కుకు శంకుస్థాపన చేశారు. రూ.156 కోట్లతో 106 ఎకరాల స్థలంలో ఈ పార్కు నెలకొల్పుతున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో సమగ్ర, సమీకృత, సమతౌల్య అభివృద్ధి జరుగుతోందన్నారు. తమ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల కోసం పని చేయడం కాకుండా, రేపటి తరం కోసం పని చేస్తాడన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కాగా, గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో కామన్ ఫెసిలిటీ సెంటర్ కూడా అందుబాటులోకి రానుంది.

# వ్యవసాయ పొలంలో గడ్డివాము దగ్ధం



**ఇబ్రహింపట్నం .**గుర్తుతెలియని వ్యక్తులు వరి గడ్డికి నిప్పంటించడంతో రైతుకి తీవ్ర నష్టం కలిగింది.యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన మదనపురం నర్సింహ్మా వ్యవసాయ పొలంలో గడ్డివాము గుర్తు తెలియని వ్యక్తులు తగలపెట్టారు.వరి పొలాల్లో రైతులు పశువుల కోసం ఉంచిన గడ్డి దగ్ధం కావడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు.గడ్డి వాము మొత్తం కాలిపోవడంతో సుమారు 40000/- రూ వరకు రైతుకు నష్టం వాటిల్లడంతో రైతు లబోదిబోమంటున్నారు. అసలే ఎండాకాలం పశువులకు గ్రాసం లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఇలా ఉన్న మొత్తం గడ్డి కాలిపోవడంతో ప్రభుత్వం నుండి ఎలాగైనా సహకారం అందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని రైతును ఓదార్చి ధైర్య చెప్పారు. ఎమ్మెల్యే దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తనకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, పుచ్చల కేశవులు తదితరులున్నారు.

# కబడ్డీ ప్రీమియర్ లీగ్ విజేతకు ప్రోత్సాహం

టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి 20116 రూపాయలు అందివేత




**ఇబ్రహింపట్నం,** )తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ హైస్కూల్ నందు నిర్వహించిన పెద్ద అంబర్ పేట్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్స్ లో పాల్గొని, ఫైనల్ మ్యాచ్ ను వీక్షించి మొదటి బహుమతి విజేతలకు ప్రోత్సాహకంగా తన సొంత నిధుల నుంచి 20116వేల రూపాయలు టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి అందజేశారు.అలాగే విన్నర్స్ లయన్స్,టీమ్ రన్నర్స్ పాంథర్స్ టీమ్ లకు స్థానిక కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పెద్దలతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ... కబడ్డీ పోటీలో గెలిచిన టీంకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అదేవిధంగా ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు.ఇదే గ్రౌండ్ లో మేము మా చిన్నతనం లో కబడ్డీ, కోకో ఆడిన రోజులు గుర్తొచ్చాయి అని, నాటికి నేటికి చాలా మార్పులు జరిగాయి అన్నారు.కబడ్డీ క్రీడాకారులు గ్రామాలు జిల్లా స్థాయి వరకే కాకుండా, తమ క్రీడా నైపుణ్యంతో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల వరకు వెళ్లాలని వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తాము అన్నారు.అదేవిధంగా ఈ టోర్నమెంట్ కు రెండో బహుమతి గెలుపొందిన వారికి రూ.17116/- ఇచ్చిన 8వ వార్డు కౌన్సిలర్ పండుగుల జయశ్రీ రాజు,మెమొంటోలు, కప్పులు స్పాన్సర్ చేసిన 6వ వార్డు కౌన్సిలర్ పసుల రాజేందర్ ని టోర్నమెంట్ కు సహకరించి యువతను ప్రోత్సహించిన వారందరినీ దండెం రాంరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దండెం కృష్ణ రెడ్డి, పసుల రాజేందర్,సిద్దేంకి కృష్ణ రెడ్డి,కంచర్ల సత్యనారాయణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుకా జగన్, పిల్లి నగేష్ యాదవ్,గంట శ్రీనివాస్ రెడ్డి,పసుల రఘుపతి, రామచంద్ర రెడ్డి, పోరెడ్డి మధుసూదన్ రెడ్డి, పొలపల్లి శ్రీరాములు, పాలడుగు నాగార్జున, అక్షయ్, పండుగుల నరేష్, గ్రామ పెద్దలు, కబడ్డీ ఆటగాళ్ళు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొని కేరింతలు వేస్తూ విజేతలను ప్రోత్సహించడం జరిగింది.

# రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు..



రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గూడెం తిరుపతి ఆధ్వర్యంలో తహసిల్దార్ వినయ లతకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఇది వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గౌరవ వేతనం ఇస్తామని పలుమార్లు ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వడం లేదని, ప్రజలకు సేవ చేసే మాకు గుర్తింపు లేకుండా పోయిందని,వచ్చే కమీషన్ ఏమాత్రం సరిపోవడం లేదని తమ గోడును వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తక్షణమే స్పందించి రేషన్ డీలర్లకు కనీస వేతనం అందజేసి పర్మినెంట్ చేయాలన్నారు.సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

# జిహెచ్ఎంసి అధికారుల ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలి పై అవగాహన కార్యక్రమం..





- మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్ అనే నినాదం తో జిహెచ్ఎంసి సిబ్బంది ర్యాలీ...
- రెడ్యూస్,రెస్యూ,రీసైకిల్ అనే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
- జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ సహాయ వైద్య ఆరోగ్య అధికారిని స్వప్న రెడ్డి.

**కాప్రా, జూన్ 6 (శుభ తెలంగాణ)** కాప్రా సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,స్వచ్ఛ ఆటో సిబ్బంది ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ సహాయ వైద్య ఆరోగ్య అధికారిని స్వప్న రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించడానికి జిహెచ్ఎంసి సిబ్బంది కృషి చేస్తున్నారని శానిటేషన్ సిబ్బంది,మున్సిపల్ అధికారులు,స్వచ్ఛ ఆటో ట్రాలీలతో కలిసి ర్యాలీ నిర్వహించి మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్ అనే నినాదంతో ప్రజలను చైతన్య పరచడానికి శ్రీకారం చుట్టారని త్రిబుల్ ఆర్ రెడ్యూస్,రెస్యూ,రీసైకిల్ అనే కార్యక్రమం లో ప్లాస్టిక్ సామాన్లు,పాత పుస్తకములు, పాత దుస్తులు,పాదరక్షలు,ఇనుప సామాగ్రి, వంట సామాగ్రి,ఎలక్ట్రికల్ సామాగ్రి,పరుపులు మొదలగు పాత సామాన్లను మీ దగ్గరలో గల జిహెచ్ఎంసి కార్యాలయం ఏర్పాటుచేసిన త్రిబుల్ ఆర్ సెంటర్లలో జమ చేయాలని కోరారు.ఈ ప్రక్రియ మే 15 నుండి మొదలు కాబోతున్న సందర్భంగా ప్రజలకు తెలిసే విధంగా కాలనీలలో అధికారులతో కలిసి కాలనీసంఘాలు,స్వచ్ఛంద సంఘాలు,మహిళా సంఘాలు,విద్యార్థినీ,విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతో కలిసి పలు కాలనీలలో ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రజలు త్రిబుల్ ఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్ అనే సూత్రాన్ని పాటించాలని ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జవాన్లు రామకృష్ణ,రాజు,సుకన్య,కృష్ణ, స్వచ్ఛ ఆటోల ఇన్చార్జి ఐ ఎస్ ఎం నవీన్ రెడ్డి,ఎస్ఎఫ్ఏ లు వసంత,మంజుల,సుజాత,వై.కుమార్ జిహెచ్ఎంసి ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భయానకంగా హోర్డింగ్స్ నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతాల్లో అక్రమ హోర్డింగ్స్





- ఇటీవల చిన్న గాలి దుమారం కే కూలిన హోర్డింగ్
- పట్టించుకోని మునిసిపల్ అధికారులు-అనిల్ రెడ్డి బీజేపీ అధ్యక్షులు

**మేడిపల్లి,** పీర్జదిగుడా నగరం లో అక్రమ హోర్డింగ్స్ పై చర్యలు తీసుకోవాలని పీర్జదిగుడా నగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెమలికొండ అనిల్ రెడ్డి ఒక ప్రకటన లో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి రోడ్ కి ఇరువైపులా భయంకరంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసి అక్రమార్కుకు సొమ్ముచేసుకుంటున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న అక్రమ హోర్డింగ్స్ వల్ల మునిసిపల్ ఆదాయం కి గండి పడుతున్నాయి ఇటీవలి వచ్చిన చిన్న గాలి దుమారం కె మేడిపల్లి రామాలయం వద్ద ఉన్న పెద్ద హోర్డింగ్ నేల కూలింది అదృష్టషాత్తు ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు కానీ కొన్ని కార్లు ద్వాశం అయ్యాయి,అలాంటి ప్రమాదకర హోర్డింగ్స్ నిత్యం రద్దీగా ఉండే రాఘవేంద్ర హోటల్ ముందు ఏర్పాటు చేస్తున్నారు ఈ హోర్డింగ్ వచ్చే వర్ష కాలం లో వచ్చే గాలి వర్షాలకు నేల కూలితే భారీ ప్రాణ నష్టం ఆస్థి నష్టం ఏర్పడే ప్రమాదం ఉంది ఇప్పటికైనా పీర్జదిగుడా నగర్ పాలక సంస్థ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ అక్రమ హోర్డింగ్స్ ని తొలగించాలి అని కోరుతున్నారు



# భూకబ్జా ఆరోపణలు అవాస్తవం...

- ప్రజల భాంధవుడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి...
- అభిమానంతోనే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాలనీ...

జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,జెడ్పీ వైస్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య భూమిని కబ్జా చేశారంటూ ఆధారాలు లేని అవినీతి ఆరోపణలు చేస్తున్నారని,ముత్తిరెడ్డి కాలనీవాసులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ప్రజల బాంధవుడు జనగామ ఎమ్మెల్యే, వారిపై అభిమానంతో మాత్రమే కాలనీకి పేరును పెట్టాము కానీ వారికి ఈ కాలనీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలోని సర్వే నంబర్ 580 ,582 పోచంపల్లి ఆగమల్లయ్య 1976లో మార్క సిద్దయ్య ,మార్క నర్సయ్య, మార్క రామయ్య , మార్క యాదగిరి దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని , ఆ భూమిని 3766/1976 ఎస్ ఆర్ ఓ జనగాం లో రిజిస్టర్ చేయడం జరిగిందని అన్నారు . 1987లో పోచంపల్లి ఆగమల్లయ్య 10 గుంటల భూమి జిల్లా సరోజనకు, మిగిలిన 7ఎకరాల 5 గంటల భూమి లో 150 మందికి ప్లాట్లు తన అవసరాల నిమిత్తం విక్రయించడం జరిగిందని అన్నారు.

ప్లాట్లలో నిరుపేద ప్రజలు అయిన పద్మశాలీ,పేరుక,గౌడ,కుమ్మరి,కమ్మరి, వడ్రంగి,కురుమ,యాదవ, వడ్డెర,మాదిగ,మాల,వైశ్య, రెడ్డి కులస్తులందరూ ప్లాట్లు కొనుగోలు చేశారు అని అన్నారు. అయితే ఈ ప్లాట్ లకు అభిమానంతో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పేరుతో బోర్డును ఏర్పాటు చేసుకుంటే గిట్టని వారు గిరబోయిన అంజయ్యకు, ఎమ్మెల్యేకు ఈ భూమిని కబ్జా చేశారని ఆధారం లేని ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. ప్లాటు యజమానులు అందరం కలిసి బచ్చన్నపేట ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వగా సర్వే చేపిస్తానని చెప్పి అందరికీ నోటీసులు పంపారు. మార్క వాళ్లు ఇట్టి భూమిని కొలవద్దని ఎమ్మార్వో కి నోటీసు పంపుతున్నారు. ఈ భూమిని సర్వే చేస్తే మార్కవారికి వారి భూమి కంటే ఎక్కువ భూమి ఉందని బండారం బయటపడుతుందని,కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ప్రజాక్షేత్రంలో గాని సభ ఏర్పాటు చేసి ఈ భూమి ఎవరిదో సర్వే చేసి మా భూమి ఉంటేనే మాకు ఇప్పించాలని వేడుకున్నారు.ఈ మావేశంలో జిల్లల బుచ్చయ్య, అర్చన,పెల్లి చక్రపాణి, పోచంపల్లి చంద్రం, మామిడాల పాండు, బొమ్మన బిక్షపతి, అందె శ్రీను, గోలి బుచ్చిరాజు, బొమ్మెన శ్రీనివాసు, వంగ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు...



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం .



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా పిట్లం మండల కేంద్రానికి సుమారు 1185345 రూపాయలతో

7 గురు లబ్దిదారులకు, గౌరారం గ్రామానికి సుమారు 1016226 రూపాయలతో 9 మంది లబ్దిదారులకు, చిల్లర్గి గ్రామంలో సుమారు 6,64,967 రూపాయలతో 4 గురు లబ్దిదారులకు బోరు వేయించి విద్యుత్ కనెక్షన్‌తో మోటార్ బిగింప చేశారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జుక్కల్ స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే అందజేశారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం సీఎం కెసిఆర్ నిరుపేదల వృత్తి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పిట్లాం యం పి పి కవితా విజయ్ , జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి , మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు వాసరి రమేష్ , చిన్న కొడప్ గల్ సొసైటీ ఛైర్మన్ నారాయణ రెడ్డి , సర్పంచ్ జొన్న విజయ శ్రీనివాస్ రెడ్డి , పెద్ద కొడప్ గల్ యం పి పి ప్రతాప్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ , సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి , పలువురు బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన..



కామారెడ్డి జిల్లా మండలంలోని అంగన్వాడి సెంటర్ -2లో సేవా సంఘం టి ఐ-2 కామారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కార్యక్రమంలో ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా తమ ఆరోగ్యం పై అనుమానం వచ్చిన దగ్గర్లోని ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం నిర్వహణ అధికారి కరుణ, అంగన్వాడి టీచర్ బాలమని, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2లక్షల ఉద్యోగాలు భర్తీ.



- తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణకు ప్రత్యేక సపోర్టు ఏది.
- జైలుకు వెళ్లి వచ్చిన తెలంగాణ ఐడెంటి కార్డులు.
- యూత్ డిక్లరేషన్.
- ఆల్ ఇండియా ఆదివాసి వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్.

**మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ఆదివాసి వైస్ చైర్మన్ తేజావత్.బెల్లయ్యా నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన వసతులు తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దగ్గరకు వస్తున్న కొద్దీ ఇంకా ప్రత్యేక రాష్ట్రం అని చెప్పి తెలంగాణ రాష్ట్రానికి ఏమి ప్రత్యేకత ఇచ్చింది, ఏం సపోర్ట్ ఇచ్చింది అని ఆయన మాట్లాడుతూ, వెనుక బడిన తెలంగాణలో తెలంగాణ వస్తే తెలంగాణ ప్రజలు బాగుపడతారని తెలంగాణ తెచ్చుకున్నాం, అయినా ఇంతవరకు ఏమి చేయలేదు అని వచ్చే ఎన్నికల్లో ప్రజల ఓట్లను దండుకొనుడు తప్ప ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంలో ఈ తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఘాటుగా స్పందించారు. అలాగే హైదరాబాదులో ప్రియాంక గాంధీ నేతృత్వంలో యూత్ డిక్లరేషన్ చేయబడింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువకులందరికి రెండు లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేస్తామని అలాగే ప్రైవేట్ రంగంలో తెలంగాణ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని 75%శాతం స్థానిక నిరుద్యోగులకు, యువకులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రత్యేకమైన చట్టాన్ని తెస్తామని, అవసరమైతే పార్లమెంట్లో కొట్లాడుతామని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరూ జైలు పాలైన అందర్నీ గుర్తించి ఐడెంటి కార్డులు ఇచ్చి వారందరికీ ప్రభుత్వ బ్యాంకులలో 10 లక్షల రూపాయల రుణాలను కాంగ్రెస్ పార్టీ రాగానే మొట్టమొదటగా యువకులందరికీ అందిస్తామని బెల్లయ్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనవత్ రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మహబూబాద్ మాజీ జెడ్పిటిసి చిన్నారెడ్డి వెంకటేశ్వర్లు బీరం శ్రీపాల్ రెడ్డి మండల నాయకులు బుడిగే సతీష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి కన్నబోయిన వెంకన్న రాస మల్లయ్య యాకయ్య అజ్మీర సురేష రాములు తండ సర్పంచ్ లక్ష్మణ్ సూర శ్రీను బానోత్ హరి పంజరబోయిన శ్రీను ఎలమందల శ్రీనివాస్ రాచర్ల నాగయ్య సుందర్ ఎన్ విజయ్ కార్యకర్తలు ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం....

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ %డ% కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



**ఎల్బీనగర్ :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రియదర్శిని కాలనీ ఫేస్ -1 లోని మంగళవారం మార్నింగ్ ఒక కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులుతో కలిసి వీధి వీధిన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మిగిలి ఉన్న సమస్యలను,కనీస మౌలిక సదుపాయాలను తొందర్లోనే పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రోజు ఉదయాన్నే కాలనీవాసులు కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో సొంతంగా షటిల్ కోర్టును ఏర్పాటు చేసుకొని అందరు కలిసి ఒక కుటుంబ సభ్యులు లాగా ఉదయాన్నే వ్యాయామాలు చేస్తూ కలుసుకోవడం అందులో ఈరోజు నేను మీతో కలిసి షటిల్ ఆడుతూ వివిధ సమస్యలపై చర్చించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మరో రెండు రోజులలో తాగునీటి పైప్లైన్ పనులు ప్రారంభించి పూర్తి చేస్తారని తెలియజేస్తూ అదే విధంగా విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మధుసూదన్ రెడ్డి, గోరిగ లింగస్వామి,శ్రీనివాసులు, సత్యనారాయణ రెడ్డి,సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి మరియు నాయకులు చిన్న యాదవ్, కడారి యాదగిరి, పారంద సాయి తదితరులు పాల్గొన్నారు.

## తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలో విశ్వకర్మ నాయకులు



**మేడిపల్లి,** జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు సీనియర్ బీజేపీ నాయకులు కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా అమనఉగల్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర నాయకులు తల్లోజు చెన్నయ్య చారి ,గన్నోజు భాస్కర చారి ముకురోజు పరిపూర్ణ చారి మేడోజు రామబ్రహ్మం ,కాసోజు మహేష్ చారి,నర్సింహా చారి ,శివ శంకర చారి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో ఆచారి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు

## పెద్దలు పనిలో పిల్లలు బడిలో

- తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు రవీందర్
- కొత్తగూడెం స్కూల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ




మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలోని ప్రాథమికొన్నంత పాఠశాల కొత్తగూడెం స్కూల్ ప్రధానోపాధ్యాయులు గుగులోతు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ పెద్దలు పనిలో, పిల్లలందరూ బడిలో ఉండాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు ఐదు సంవత్సరాల చిన్నారులందరూ తప్పనిసరిగా పాఠశాలకు రావాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సంవత్సరం ఒకటవ తరగతిలో 10 మంది పిల్లలను స్కూల్లో నమోదు చేయడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు రెండు జతల బట్టలు పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందిస్తూ, వారానికి మూడు రోజులు గుడ్లు అందిస్తుందని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని తల్లిదండ్రులకు తెలియజేయడమైనది. మన ఊరు మనబడి లో భాగంగా పాఠశాలకు మూడు అదనపు తరగతి గదులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్, రవి ,రాజేష్, వెంకట్ నారాయణ, అంగనవాడి టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక దిగ్గజాల చూపు తెలంగాణ వైపు:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...





**ఎల్బీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆటో నగర్ నందు రంగారెడ్డి జిల్లా ఇండస్ట్రియల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించారు. దానిలో భాగంగా ఇప్పటి వరకు మంచినీటి సౌకర్యం లేదని అన్నారు. అలాగే నూతన రోడ్లు వేయాలని కోరారు. అలాగే రాబోయే రోజుల్లో ఆటోనగర్ వద్ద ఎక్స్ప్రెస్ వే వస్తున్న నేపథ్యంలో మా యొక్క లారీలు సాఫీగా రావడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి స్పందించిన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మంచినీటి సౌకర్యం,రోడ్ల నిర్మాణం చెప్పడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ఎక్స్ప్రెస్ వే పనుల్లో భాగంగా లారీలు సాఫీగా రావడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలలో పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించింది. పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే విషయంలో సరళీకరణ విధానాలను అవలంబించి టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటు చేయడంతో ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాల చూపు తెలంగాణపై పడింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు నేతృత్వంలో ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశ్రామిక వేత్తలకు అన్ని సౌకర్యాలను కల్పించడంలో పారిశ్రామిక అభివృద్ధి,మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ (టిఎస్ఐఐసి) ముందున్నది. రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖా మంత్రి కె.తారక రామారావు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ సంస్థలకు సంబంధించిన యజమానులను కలుసుకొని తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. దీనితో ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలు శీఘ్రగతి అనుమతులతో పారిశ్రామిక వేత్తలు పలు పరిశ్రమలను స్థాపించడంతో పాటు,కొన్ని పరిశ్రమలు ఉత్పత్తులను కూడా ప్రారంభించాయి. దీనితో తెలంగాణలోని నిరుద్యోగులకు ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ సమస్యకూడా కొంతవరకు పరిష్కరించబడింది అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్త, మాన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,రాష్ట్ర బారాస నాయకులు ఒరుగంటి వెంకటేష్, సీనియర్ నాయకులు నల్ల రఘుమారెడ్డి,సుంకోజు కృష్ణమాచారి,ఎల్బీనగర్ నియోజకవర్గ బారాస పార్టీ యువజన అధ్యక్షులు ముద్ద కళ్యాణ్,పలు డివిజన్ల అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,రాజిరెడ్డి,టంగుటూరి నాగరాజు,చీర శ్రీనివాస్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు మదన్ మోహన్, విజయేందర్ రెడ్డి,శ్రీనివాస్ బాబు, శేషు,ఉస్మాన్ పాషా,ఆంజనేయులు, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య కురుమ గారి జన్మదిన వేడుకలు

- కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- కురుమలను గుర్తించి అసెంబ్లీ సీట్లు ఇచ్చిన పార్టీలకే కురుమలు మద్దతు

**మేడిపల్లి,** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల పరిధిలో
కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ కురుమ (%+చీఖ%) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్రంలో కురుమలకు ఇప్పటివరకు రాజకీయంగా ఎదగనీయలేదు. ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే మంత్రి గాని ఇవన్నీ పార్టీలకు త్వరలో గుణపాఠం చెప్పక తప్పదు. రాబోయే ఎన్నికల్లో కురుమలను గుర్తించి అధికంగా సీట్లు ఇచ్చిన పార్టీకి కురుమ చైతన్యం మద్దతిస్తుంది. కురుమలు అంత ఏకమై రక్తదానం కార్యక్రమం లో యువత పెద్దఎత్తున పాల్గొనడం చాల సంతోషంగా ఉంది. రాబోవు ఎన్నికల్లో బిర్లా ఐలన్నా, ఎమ్మెల్యే గా గెలుపొందాలని, ఆ దిశగా కురుమ యువ చైతన్య సమితి పని చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కొడే పోచయ్య, కురుమ రక్తదానం చేసిన 25 మందికి గుర్తింపు కార్డులు అందజేశారు. కే.వై.సి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, కార్యదర్శి,కొల్లు రమేష్ కురుమ ,కొత్తూరి చెంద్రమౌళి కురుమ,కేమిడి సత్యనారాయణ కురుమ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గూడ రాజ్ కుమార్, కురుమ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు,రావుల ఐలయ్య కురుమ, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ముత్త యాదగిరి కురుమ,మేడ్చల్ జిల్లా నాయకులు జంగిటి శ్రీనివాస్ కురుమ,మరాఠీ శివేందర్ కురుమ,చిందం భాస్కర్ కురుమ,చెంగిచెర్ల కురుమ సంఘ అధ్యక్షులు పర్వతాలు కురుమ, మల్లికార్జున్ నగర్ కురుమ సంఘం అధ్యక్షులు వసూరి జంపన్న కురుమ, పీర్జాదిగూడ కురుమ సంఘం అధ్యక్షులు జోగు సోమయ్య కురుమ తూర్పు బోడుప్పల్ కురుమ సంఘం గౌరవఅధ్యక్షులు కొడే రమేష్ కురుమ, మరియు వివిధ కురుమ సంఘాల నాయకులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పడకేసిన BRS పాలన

- బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్.
- బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి.సురేందర్ రెడ్డి.



**మహబూబాబాద్ :**భారతీయ జనతా పార్టీ గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బిజెపి గిరిజన మోర్చా మానుకోట జిల్లా అధ్యక్షులు గుగులోతు.రాంబాబు నాయక్ అధ్యక్షతన బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ జిల్లాలలో పాలన మొత్తం కూడా దశాబ్ది ఉత్సవాల పేరుతో పడకేసిందని అన్నారు. ఈ ఉత్సవాల పేరుతో అధికార పార్టీ నాయకులు ,ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాకుండా బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం లాగా ఉంది అని అన్నారు. 9 సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయనటువంటి ఈ ప్రభుత్వం ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు తెలంగాణ ప్రాంతంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని ఎవరిని కదిలించిన కన్నీళ్లు ,కష్టాలు, తప్ప సంతోషం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పండించినటువంటి పంటను రైతులు నెలలు తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దా పడిగాపులు ఉండే పరిస్థితి ఈరోజు వరకు కూడా రైతు ఖాతాలోకి ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు రాలేదని అన్నారు. ఉద్యోగాలు లేక యువత పొట్టకూటి కోసం వలసలు పోయే పరిస్థితి తెలంగాణలో నెలకొంది అని అన్నారు,రైతులకు రుణమాఫీ అందక అప్పుల ఊబిలో తట్టుకోలేక రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులకు నెలవారి జీతాలు సకాలంలో అందించక బంగారు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా బరోసా దొరకడం కరువైందన్నారు. నెల వారి జీతం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ డీలర్ల సమ్మె వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారనీ పేదలకు బియ్యం అందించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది అన్నారు. తక్షణమే రేషన్ డీలర్ల సమస్యను సంప్రదింపులు జరిపి పేదలకు అందాల్సినటువంటి నిత్యవసర సరుకులను సరఫరా చేసే దిశగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. అనేక రకాల సమస్యలతో తెలంగాణ సమాజం మొత్తం ఇబ్బందులు పడుతున్నారని దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికారులు ,ప్రజాప్రతినిధులు ఫుల్ బిజీగా ఉన్నారని ప్రజలను పట్టించుకోని నాధుడే కరువయ్యాడని అన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు మల్లయ్య గౌడ్, బత్తుల లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి రసమల వెంకటేశ్వర్లు, కిసాన్ మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకయ్య,.శ్రీను,మౌలా,రవి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జున్ రెడ్డికి నీరాజనాలు పలుకుతున్న కల్వకుర్తి ప్రజానికం

- కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను వీడి అర్జున్ రెడ్డి సమక్షంలో వైయస్సార్టిపి పార్టీలో చేరికలు
- కడ్తాల్ మండల అధ్యక్షుడు బొల్గం నరేష్ గౌడ్



**కడ్తాల్, రంగారెడ్డి,:**గ్రామాలు, తండాలు, మహిళా, యువకులు అర్జున్ రెడ్డికి నీరాజనాలు పలుకుతున్న కల్వకుర్తి ప్రజానికం అని కడ్తాల్ మండల అధ్యక్షుడు బొల్గం నరేష్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండల అన్మాస్పల్లి గ్రామపంచాయతీ పుల్లేరు బోడు తండ గ్రామపంచాయతీ నుండి పెద్ద ఎత్తున గ్రామ మహిళలు యువకులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వీడి అర్జున్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ తెలంగాణ పార్టీలో చేరారు. ఆనాటి వైస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన గడపగడపకు అందాలంటే అది వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ ద్వారా షర్మిలమ్మ ద్వారానే సాధ్యమైతుందని నమ్మి నేడు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విడిచి అర్జున్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ తెలంగాణ పార్టీలో చేరారు. హనుమంత్ లక్ష్మణ్ నవీన్ హర్యా మహేష్ రమేష్ కిరణ్ భక్య రాజు శీను లక్ష్మి కమ్లి స్వప్న మంజుల శారద శాంతి పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కర్తాల్ మండల అధ్యక్షుడు బొల్గం నరేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, యువజన విభాగ అధ్యక్షుడు శ్రీను, రాకేష్ రెడ్డి, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com